


ఉదయం పది గంటలు కావస్తోంది.

రాజారావు భోజనం ముగించి వక్కపొడి నములుతూ వీధి అరుగు మీద నిలబడ్డాడు...ఆ తరువాత ఏం చెయ్యాలో తోచడంలేదు. ఆ వీధిలోనే కాపురం వున్న ఒకరిద్దరు ఉద్యోగులు తనుపని చేసే ఆఫీసులో పనిచేస్తున్నవారు. వారు ఆఫీసుకి గబగబా వెడుతూ అరుగుమీద నిలబడ్డ రాజారావుని చూసి ఒక్కక్షణం నిలబడి నమస్కారం చేశారు ... పలకరించారు.

రాజారావు మనసులో తెలియని వెలితి... అవమానం ..

ముఖం వెలవెలబోయింది.

తెచ్చిపెట్టుకున్న నవ్వుతో ప్రతి నమస్కారం చేశాడు.

'వేళయినట్లుంది—త్వరగా వెళ్ళండి... మేనేజరు ఘాటకుడు' అన్నాడు.

వాళ్ళు నవ్వుకుంటూ చక్కాపోయారు.

మామూలుగా అయితే తన యెదురుపడకుండా ముఖం తప్పించుకుని తిరిగేవాళ్ళు వారు. ఈ నాడు నిలబడి నమస్కరించి, పలకరించడం రాజారావుకి అవమానం భరించలేనంతగా అనిపించింది, తను పేరుకి గుమస్తాయేకాని ఆఫీసంతా ఏకచ్ఛత్రాధిపత్యంగా యేలాడు. తనకు తెలియకుండా అధికారి ఎవ్వరి విషయంలోను స్వతంత్రించి నిర్ణయించడం యెన్నడూ జరగలేదు. అలాగ జరిగిందో ... ఆ కాగితాలు ఆఫీసు దాటేవికావు. ఒక్కొక్కప్పుడు బుట్టదాఖలు అయిన ఘట్టాలుకూడా లేకపోలేదు.

అల్లాగని తను యెవరికీ ద్రోహం చెయ్యలేదు...ఎటొచ్చీ అవి తనద్వారా వెళ్ళవలసిందే. యెవరైనా ... అంతే. అలాగని లంచాలు పట్టిందీ లేదు. లోకంమాత్రం రెండు చేతులా లంచాలు పుచ్చుకున్నాడంటుంది...అది తన అంతరాత్మకు తెలుసు.

రాజారావు ఆలోచిస్తూ నిలబడిపోయాడు.

గత సాయంత్రంతో రాజారావు పాతిక సంవత్సరాలుగా ఏలిన గుమాస్తా వుద్యోగకాలం ముగిసి పదవీ విరమణ చేశాడు.

అలవాటు ప్రకారం పది గంటలకు భోజనంచేసిన రాజారావుకి ఆపైన ఏం చెయ్యాలో తోచలేదు. మామూలుగా అయితే ఆఫీసు బట్టలు వేసుకుని, కాగితాల దస్త్రంచేత పట్టుకుని వెళ్ళిపోయేవాడు. ఆ వెళ్ళడం వెళ్ళడం సాయంత్రం ఆరు గంటలకో పైగా ఏమైనా పనులుంటే ఏ ఎనిమిదో అయేది యింటికి వచ్చేసరికి. అంతవరకు కుర్చీకి అతుక్కుపోయి పనిలో నిమగ్నమయేవాడు.

అరుగుమీద నిలబడి అరగంటపైగా అయింది.

అతని సర్వీసులో పనిలేని రోజులు లేకపోలేదు... సెలవలు వస్తూండేవి...అయితే అదొకరకం...అప్పుడు ఉద్యోగి...

మరి ఇప్పుడు?...నిరుద్యోగి...!!

ఆలోచించలేక అతని మనస్సుశూన్యంగా వుంది.

'పోస్ట్' అని కేకవేసి వో కార్డు రాజా

రావు చేతికిచ్చి వచ్చినంత వేగంగామా సైకిలెక్కి సందుమళ్లి పోయాడు పోస్టు వాడు. యాంత్రికంగా పుచ్చుకున్నాడు కార్డు...పెళ్లి శుభలేఖ...దూరపు బంధువుల తాలూకు వారిది...హాల్లోకివెళ్లి కుర్చీలో మేనువాల్చాడు శుభలేఖ కుర్చీప్రక్కన పడేసి.

ఎవరో తన చేతులు విరగ్గొట్టినట్లు, తన మనస్సంతా శూన్యమైనట్లు, తను ఒక అచేతనమైన పదార్థంగా అయిపోయి నట్లు అనిపించింది రాజారావుకి.

కాలం స్తంభించినట్లుందతనికి.

సాయంత్రం గాలికి కాస్త పార్కు వైపు వెడదామా అనిపించింది. అలవాటుగా కండువా భుజాన వేసుకుని బైలుదేరాడు. వీధి చివర సుబ్బారావు కనబడి పలకరించాడు.

సుబ్బారావు టైపిస్టుగా పనిచేసి రిటైరయి రెండేళ్లయింది. రాజారావు యింటికి నాలుగు యిళ్ల అవతలవున్న శ్యామలరావు గారు బజారునుండి కాబోలు వస్తున్నారు. చేతి సంచీ నిండుగా కనబడుతోంది. ఆయన రివెన్యూ డిపార్టుమెంటులో గుమాస్తాగా పనిచేసి పదవీ విరమణచేసి మూడు సంవత్సరాలయింది.

'మనం అంతా ఒక కోవకి చెందిన వాళ్లం అయాం' అన్నాడు పలకరింపుగా.

పార్కులో సిమెంటు బెంచీమీద కూర్చు న్నాడు రాజారావు. ఒక ప్రక్క చిన్న పిల్లలు ఆడుకుంటున్నారు. కొంచెం దూరంలో పెద్ద పిల్లలు నెట్‌కట్టి బ్యాట్‌మింటన్ ఆడుతున్నారు...అక్కడా అక్కడా జనం చిన్న చిన్న గుంపులుగా కూర్చుని వున్నారు...పార్కులోని లౌడ్‌స్పీకర్‌లోంచి వయొలిన్ వాయిద్యం వినవస్తోంది.

'ఏమోయ్ రాజారావూ!'

పిలుపు వినవచ్చిన దిక్కుగా చూశాడు రాజారావు. అక్కడ కూర్చున్న వారిలో ఒక గుంపులోంచి ఓ వ్యక్తి చేయెత్తి పిలుస్తున్నాడు.

'ఎవరు చెప్మా?' అనుకొన్నాడు రాజారావు. మర్యాదగా వుండదని అటు వెళ్లాడు.

పిలిచిన అతను తన చిన్ననాటి స్నేహితుడు సత్యం. 'ఒరే' అంటే 'ఒరే' అనుకునేటంత సాన్నిహిత్యం వాళ్లది. పెద్ద వాళ యాక ఎవరి దారి వారిదై విడి

పోయాడు. యాదృచ్ఛికంగా ఒకటి రెండు సార్లు రైల్లో కలుసుకొనడం జరిగింది యిలాగే.

ఆ కబురు యీ కబురు చెప్పకోడంలో ఆ మిత్రుడు ఉద్యోగ విరమణచేసి ఆరు మాసములైందిట.

'నీకింకా సర్వీసెంత వుంది?' అని అడిగాడు మిత్రుడు.

రాజారావు కంఠం రుద్ధమైంది. 'నిన్నటితో అయిపోయిం'దన్నాడు.

నలుగురిలోకీ రావడానికి ఏదో తప్పు చేసిన వానివలె జంకుగా, సిగ్గుగా వున్నట్లనుభూతి కలుగుతోంది.

'హారే! అదేమిట్రా? అలాగ అయి

## ఓం నమః శివాయం

కం॥ రమణీయ రజితగిరిని
రాజిల్లు రత్న రావణ దర్ప
విదారుడున్
రిక్త హస్త అసహాయుడను
రీతి, నీతి, రసజ్ఞ రాజ విరాజ
విశ్వస్॥

కం॥ రుద్రుడు భీకరుడు కాడు
రూపులేని లింగన్న నా వాడే
నా దేవుడున్
రుషిదు నిస్వార్థు డీతడు
ర్యూపా, పు చూపడు, చతురుడు,
గుప్త చిదంబరుడే॥

కం॥ రెవ్వరికి సాటిరాడే
రేయింబగులు రక్షణాదీక్ష
దక్షుడున్
రైతాగ్ని రసజ్ఞరాజా
రౌసభౌన భోడడు అసమాన
శూర శివుడు॥

కం॥ రోదన వేదన విందుడు
రౌద్రాకార విసర్జించి వినయు
డయ్యెడిక్
రంకె కేక విన నొల్లడు
రఃవిహార, విలాస, వినీల
విచిత్రుడే॥

—రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి.

పోయావు?' అన్నాడు పోడాట్సు ధోరణితో మిత్రుడు.

'అబ్బే. ఏం లేదు ... ఆఁ ఎప్పుడు వచ్చావీవూరు....' అన్నాడు తమాయించుకుంటూ రాజారావు.

'ఏదీ ఇవ్వాళే వచ్చాను. అక్కా, బావ యిక్కడ వున్నారు. చూచి వెడదామని వచ్చాను—మళ్ళీ వూళ్లో వున్నట్లు తెలియదు.' అన్నాడు సత్యం. ఇద్దరూ మాట్లాడు కుంటున్నారు ... మాట్లాడుకోడం యేమిటి!...సత్యం చెబుతున్నాడు. రాజారావు తల వూపుతున్నాడు...అంతే...

'మా యింటికి రా' పిలిచాడు మిత్రుణ్ణి రాజారావు'

'రేపు వస్తాలే వూళ్లోవుంటే...' అని యింటి ఎడ్రసు తీసుకొన్నాడు మిత్రుడు,

ఇంటికి వస్తున్న రాజారావుకి షికారు నుండి వస్తున్న యిద్దరు వ్యక్తులు కనబడ్డారు వారిద్దరూ మిత్రులు ... ఒకరు శంకరంగారు. తాసిల్దారుచేసి రిటైరయాడు ... రెండవ ఆయన గోపాలరావు గారు ... పోస్టుమాస్టరుచేసి పదవీ విరమణ చేశాడు. వాళ్లిద్దరూ కలిస్తేగాని విడిగా యెప్పుడూ కనబడరు బజారుకిగాని, షికారుకిగాని, మరెక్కడికిగాని యిద్దరూ కలిసే వెడతారు. ఆ వెళ్లడంలోనూ నడిచే వెడతారు కబుర్లు చెప్పకుంటూ కులాసాగా!

ఆనాడు గుమ్మం దిగింది మొదలు మళ్లీ గుమ్మంలో అడుగు పెట్టేవరకూ అడుగడుగునా రిటైరయిన వాళ్లే కనబడుతున్నారే! ... చిత్రం ... వీరంతా వూళ్లో వున్న వాళ్లే ... రోజూ తిరిగే వాళ్లే...ఇన్నాళ్లూ తను యెక్కడకు వెళ్లినా అంతా వుద్యోగస్థులే!. వాళ్ల వాళ్ల డ్యూటీలకు హడావిడిగా వెడుతూనో, డ్యూటీలనుండి వస్తూనే కనబడేవారు... బాగా తెలిసిన వారైతే తమ తమ ఉద్యోగాలలోని సాధక బాధకాలు...గొడవలు ఒకరితో ఒకరు కలబోసుకుంటూండేవారు! ఇదేమిటి! . ఈనాడూ ఒక్కరూ ఉద్యోగస్థులు కనబడరేం? ..అసలే మనశ్శాంతి లేక ..అడుగడుగునా ఏదో మరచిపోయినట్లనుభూతితో .బాధపడుతున్న తనకు రిటైరయిన వాళ్లే కనబడ్డం! ..కనబడిన ఆ వ్యక్తుల విషయం తన దృష్టి నెందుకాకర్షిస్తోంది...? ఆలోచనలతో రాజారావు

మస్తిష్కం వేడెక్కిపోతోంది! గడవని కాలంతో రోజులు వెళ్లదీయడం కష్టమనిపించింది. రిటైరయిన యిరవై నాలుగ్గంటలలో రాజారావుకి.

రోజూ యేదో నిర్దిష్టమైన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలి. ఇన్నాళ్ళూ ఒక్క క్షణం తీరికలేకుండా యింతకాలంవుండి, హటాత్తుగా ఏ పనీ లేకుండా అయిపోయే

వరికి స్తబ్ధ జీవితంగా తోచింది. ముందుకాలం ఎలా గడపాలో ఆలోచించు కోడం మంచిదనుకున్నాడు.

అయితే, అతనికి ఆ కష్టం అక్కర్లే



కుండా అతని కార్యక్రమం ఏర్పాటుచేసే వారు తనకు తటస్థపడ్డ రిటైర్డ్ వ్యక్తులు!

రాజారావు వీధిలోవున్న శ్యామలరావుగారు, ముందువీధిలోని సుబ్బారావుగారు తెల్లవారే వరికి షికారుకి రమ్మని పిలిచారు!...

బజారుకి వెడుతుంటే 'వస్తారా?' అని అడిగేవారు.

'అక్కడ భాగవతం చదువుతున్నారు'

'ఇక్కడ సాహిత్య సభ జరుగుతున్నాయి.

మరెక్కడో రాజకీయ సభ జరుగుతోంది అని పిలుచుకునిపోయేవారు రాజారావుని.

ఒకనాడు వూళ్లోకి యెవరో ప్రముఖ వ్యక్తి వస్తారని తెలిసింది. ఆయన గౌరవార్థం పురజనులు ఒక సమావేశం యేర్పాటు చేశారు. శంకరంగారు అధ్యక్షత వహిస్తారట ఆ సభకు ఎక్కడ ఏ సమావేశం జరిగినా, వూళ్లోకి పెద్ద లెవరు వచ్చినా ఆయన ప్రముఖపాత్ర వహిస్తాడు. తన ప్రాముఖ్యత కనబరచుకోడం అలవాటు. సూర్యుడు తూర్పున ఉదయించడం యెంత ఖాయమో ఆయన ఆయా సమావేశాలకు అధ్యక్షత వహించడం అంత ఖాయం! సమావేశాల విషయంలోనే కాదు. వూళ్లో యెవరు యెక్కడ ఏ కమిటీ ఏర్పాటు చేసుకుంటున్నా అందులో శంకరంగారు పెద్దగా వున్నారన్నమాటే. ఆయన గవర్నమెంటులో తాసిల్దారుచేసి, యెన్నో గౌరవాధ్యక్ష పదవులను రిటైరయ్యాక నిర్వహించాడు. అదీ ఆయన గర్వం అంటుంది లోకం.

ఇవన్నీ వినడమే గాని శంకరంగారి వుపన్యాసం యెప్పుడూ వినలేదు రాజారావు. ఆనాడు వెళ్లాడు.

అధ్యక్షులైన శంకరంగారు ముఖ్య అతిథిని సభ్యులకు పరిచయం చేశారు...'ఇక నేను చెప్పబోయేదేమంటే మన వూళ్లోకి ఒక స్వాములవారు వచ్చారు. వారు చాలా విద్వాంసులు. వేదాంతమంతటినీ తన కరతలామలకము చేసుకున్న విశిష్ట వ్యక్తి ఆయన శ్రీకృష్ణపరమాత్మచేత అర్జునునకు బోధచేసిన భగవద్గీతను వివరించి రేపటినుండి బోధ చేస్తారట. ఈ జీవితాలు శాశ్వతం కావు. మీరంతా వచ్చి వారి వాగమృతమును

# వాన కురిసింది

సేవులవిందు చేసుకొని తరించండి. ఇటువంటి తరుణము లభించడం యీ వూర వాస్తవ్యుల పూర్వజన్మ సుకృతం. తప్పక మీరందరు రావాలని ప్రార్థిస్తున్నాను' అని కూర్చున్నారు శంకరంగారు.

'ఇదా అధ్యక్షుని ఉపన్యాసం!' ఆశ్చర్యపోయాడు రాజారావు. అతనికి క్రొత్తగాని శంకరంగారు అప్రస్తుత ప్రసంగం చేస్తాడని అందరికీ తెలుసు. అందుకే సభ్యులు ఆశ్చర్యపోలేదు.

రోడ్డు మీద నలుగురు చేరితే తనూ అక్కడికి వెళ్ళి తన వుద్యోగంలో అధికారం యెలాగ చెలాయించిందీ, తను చేసిన ఉత్తమమైన పనులు గొప్పగా చెబుతూంటాడట శంకరంగారు.

అతని పదవీకాలంలో క్రింది వుద్యోగులైన విద్యాధికులనెంతో వుసురుపెట్టేడట. లంచాలు విపరీతంగా పుచ్చుకునేవాడట. అక్కడి వుద్యోగులు చెబుతూంటారు.

తన ఉద్యోగకాలంలో వేసుకున్న బావతు దుస్తులు వేసుకుని నెత్తిన టోపీ, చేతిలో బెత్తంతో విచిత్ర వేషధారిలాగ వెడతాడు. సభలకు శంకరంగారు.

'అదిగో టోపీ దాసు' అని అంతా నవ్వుకోడం రాజారాజావు విన్నాడు.

స్వామిజీ వుపన్యాసం యెల్లాగ వుంటుందో చూద్దామనిపించింది రాజారావుకి.

రాజారావు బృందం వెళ్ళేసరికి యింకా స్వామివారు రాలేదు. కాని, సభ్యులు చాలా మంది వచ్చారు. వారంతా పెద్దవాళ్లే... మాజీ వుద్యోగస్థులే... వారంతా తలొక భగవద్గీత రక రకాల సైజులవి తెచ్చుకున్నారు

'అబ్బా! వీళ్ళంతా పాపం నాలాగే ఎంత క్షోభ పడ్డారో రిటైరయిన కొత్తలో' అనుకున్నాడు రాజారావు.

ఒక్కొక్కరినీ పరిశీలనగా చూశాడు.

ఒకరికి మూతి వంకరపోయి బుగ్గ మీద వుంది. మాట్లాడుతున్నా తెలియడంలేదు,

ఒకరికి పక్షవాతం కాబోలు. చేచెయ్యి, కాలు చచ్చుపడ్డాయి ... ఒకరికి కాలు వంగదు...ఒకపిల్లవాడిని తోడు తెచ్చుకుని ఎచ్చాడొక వృద్ధు...కీళ్లవాతంట...పాపం ...ఆయన రిటైర్డ్ జడ్జిట

ఆయన న్యాయమూర్తి!

కాని భగవంతు డాయనపట్ల అన్యాయం చేస్తున్నా డనిపించింది రాజారావుకి

'అడుగుతీసి అడుగు పెడితె గిలగిల్లాడుతున్నవాడు రాకపోతేయేం?' అని తనప్రక్కనున్న ఒకరిని అడిగాడు రాజారావు.

'ఈ రెండు ఘడియలే ఆయన జీవితంలో ఆనందంగా గడిపేవి' ఆ కాస్సేపూ ఆయన బాధలు మరచిపోతాడు...బోలెడు పింఛను వస్తుంది...భార్యలేదు...ఆయన ఆలనా పాలనాయింట్లో ఎవరికి కావాలి?... జన్మేదుఃఖం...అందులో జరమరీదుఃఖం 'అంటూ ఆ రిటైర్డు జడ్జిగార్ని గురించిన విషయాలెన్నో చెప్పాడు ప్రక్కనున్న ఆయన.

వృద్ధాప్యంలో రకరకాల అంగవైకల్యాలతో వున్న రిటైరయిన వుద్యోగులను చూసి దిమ్మెరపోయాడు రాజారావు.

ఈనాడు తనకు కాలుచెయ్యి ఆడుతోంది. కొన్నాళ్లకు తనకీ యేవో బాధలు రావచ్చు. వచ్చేమిటి ... వచ్చితీరుతాయి ... తనూమానవ మాత్రుడే ... వాటి కతీతుడెట్లా అవుతాడు ?...

ఏడాది కితమే తనకు భార్యావియోగం కలిగింది...నీడలాగ, చేదోడు వాదోడు, తన మనస్సులో వర్తించిన అనుకూలవతి లేక ఎన్నో యిడుములు పడుతున్నాడు తను. తన అన్నపూర్ణ, తన శరీరంలో సగంభాగం పోయింది. సగం భాగంతో తన జీవితం వెళ్లదీస్తున్నాడు.

'ఏమిటో ఈ పుట్టుక ... చావు... బాధలు!

ఇటువంటివారు తటస్థ పడితేనే జీవితమంటే యింతేనని విరక్తికలిగి సన్యసించాడు రాకుమారుడు గౌతముడు.

ఎన్ని బాధలకు గురి అయినా మానవుడు ప్రాణంమీద తీపిని, బంధాలనుండి విముక్తిని తనకుతానై త్యజించలేక పోతున్నాడు. అంధకార బంధురంలో జీవిస్తున్నాడు, వారి జీవితాలకు వెలుగెప్పటికి సాధ్యం ?...అనిపించింది రాజారావుకి.

స్వామిజీ వచ్చారు.

ఆయన సుమారు రెండుగంటలు చెప్పారు గీత గురించి.

రాజారావు కదేమీ అర్థంకాలేదు.

కళ్ళకు కనిపించని మహిమాన్విత శక్తి ఏదో ఏది వున్నదనుకోవాలట. దానికై (ఆ పరమాత్మకై) భక్తిసాధన చేయాలిట...

అదంతా అసందర్భంగా తోచింది రాజారావుకి.

తన భార్య పోయినప్పుడు లాంటి మాట లేవో వోదార్పుగా చెప్పేవారు !... నీవస్వత్వవు కాదు. వెళ్ళిపోయింది' అనేవారు.

ఎంత తేలికగా మాట్లాడారు,

తన భార్య అన్నపూర్ణ అన్నమయం తన జీవితానికి తీరని లోటు ... 'గృహం' అంటే యిల్లుకాదుట. 'గృహిణీ గృహ ముచ్యతే' ఇల్లాలే యిల్లన్నారు విజ్ఞులు. అది ముమ్మాటికీ నిజం అనిపించింది రాజారావుకి.

అదేయింట్లో ... అదే పరిసరాల్లో వుంటున్నా ఏదో అపరిచిత ప్రదేశంలో వున్నట్లనిపిస్తోందతనికి. ఆమే వుంటే రిటైరయాక తనకింత గిడ్డుగా గడిచేవా రోజులు ?...

ఆమె వున్నప్పుడు వచ్చిపోయే బంధువులతోను, పెద్దవాళ్ళైన తమ సంతానం తరుచు వస్తూ వెడుతూ యెంతోసందడుగా వుండేది యిల్లు ..ఇప్పుడో !...బంధువులు రావడంలేదు...సంతానంకూడా. 'ఏమిటో... అమ్మలేని యింటిలో వుండలేం నాన్నా...' అంటున్నారు.. తమతో రమ్మన్నారు. కాని, అనుక్షణం ఆమెను జ్ఞాపకం తెచ్చే ఆయిల్లు విడిచి తను వెళ్ళలేదు ... అక్కడేవుండి ఆమె గత స్మృతులతో బ్రతుకు వెళ్ళదీయ నిశ్చయించాడు...

ఒకనాడు వో సభలో గోపాలరావుగారు కనబడలేదు.

ఆయన పోయాడని తెలిసింది.

ఎప్పుడో తనగురించి యిలాగే చెప్పుకుంటారు అనుకున్నాడు రాజారావు.

ఒకపుస్తకం తీసి చదవలేక పోతున్నాడు ఒక మనోహరమైన ప్రకృతి సౌందర్యాన్ని తిలకించి ఆనందించలేక పోతున్నాడు వెనకటిలాగ మనస్సుకి నిలకడ లేదు. కాలక్షేపంలేదు.. శాంతి కరువైంది అనుక్షణం రెంగ అతనినరాలను పృంగ దీస్తోంది.

భిన్నుడైనాడు రాజారావు.

తనభార్య పోయాక యింట్లో పరాయి వ్యక్తిలాగ అనిపిస్తోం దతనికి తనకు ఏది కావలసినా ఆఖరికి దాహంవేస్తే గ్లాసును నీళ్ళు వెళ్ళితెచ్చుకుని తాగుతున్నాడు. అడగడానికి మొగమాటంచేత.

ఇక, రిటైరయిన మరుక్షణంనుండ ఏనాడో రిటైరయిన వృద్ధులమధ్య, అంగ వికలుల మధ్య జీవితం ... ఇక్కడా తన అభిప్రాయంతో పనిలేదు. వారి మధ్య తిరుగుతూండడంవల్ల తనూ వృద్ధుడైనట్లు...అవధ్యుడైనట్లు అనుభూతి పొందుతున్నాడు.

ఇంట్లో ఒంటరితనం అనుభవిస్తున్నాడు.

రాజారావు డీలాపడిపోయాడు.

స్వల్పంగా జ్వరం వచ్చింది రాజారావుకి.

రెండు రోజులైనా తగ్గలేదు. డాక్టరు వచ్చి చూశాడు. మందిచ్చాడు.

జ్వరం వచ్చింది మొదలు రాజారావు 'వాన రావాలి. వాన కురవాలి...' అంటున్నాడు.

జ్వరం తగ్గే లక్షణాలు లేకపోగా హెచ్చింది.

'డాక్టరుగారూ...ఏదో లోపల బాధ... తాపంగా వుంది. ఒళ్ళు మంట ... భరించ లేను...వాన కురుస్తుందాండి ?'

అంటాడు రాజారావు.

'ఇప్పుడు వానలొస్తాయా రాజారావు గారూ ? జ్వర తీవ్రతవల్ల అలాగ వుంది మీకు. జ్వరం తగ్గితే బాధలూ తగ్గుతాయి. అలాగ బెంబేలు పడకండి' అన్నారు డాక్టరు.

'ఏమండి, వాన కురుస్తుందా డాక్టరు గారూ...నాన్నగారి బాధలు పోతాయేమో... అస్తమానం వాన రావాలంటారు' అడిగారు రాజారావు పిల్లలు డాక్టరుగారిని.

వాళ్ళ ముఖాలలో ఆవేదన, ఆత్రుత చూసిన డాక్టరు హృదయం ద్రవించిపోయింది.

'వాన వస్తుంది. తప్పకుండా వస్తుంది ...మీరు ధైర్యంగా వుండండి ... నాన్న గారికి తగ్గుతుంది ..అబ్బాయ్ గోపీ! నాన్న గారికి ఫేన్ వెయ్యి' అన్నారు డాక్టరు.

మందులు మార్చి యిస్తున్నారాయన.

పదిహేను రోజులైనా జ్వరం తగ్గు ముఖం పట్టలేదు...తాపం తగ్గలేదు.

దుష్టగ్రహశాంతి చేస్తానని శాస్త్రుల్లు గారు వెళ్ళారు.

ఒత్తిగిలి పడుకున్నాడు రాజారావు...

గోడనున్న కాలెండరు గాలికి టప టప కొట్టుకుంటోంది.

రాజారావుకి ఏమాత్రం చల్లదనం సోకడంలేదు. అంతగాలి వీస్తున్నా.

ఒకమారు కళ్ళుతెరచి మళ్ళీ మూసుకున్నాడు.

'వాన వస్తోందా' అంటున్నాడు కళ్ళు మూసుకునే.

